తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న తరంగాలు జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
15 జూన్ 2025
సంపుటి : 2
సంచిక : 326
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## విమాన ప్రమాద ఘటనపై
# ఐదుగురితో కమిటీ



### కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు





న్యూఢిల్లీ,(తరంగాలు)
:అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం.

- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం

మిగతా 2లో

## జూన్ 19న శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర..


2లో

### ప్రకటించిన ఇస్రో



## గద్దర్ సినీ అవార్డుల వేడుకలో
# ఆసక్తికర ఘటన

### సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్
### తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

మిగతా 2లో

హైదరాబాద్, (తరంగాలు)
గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని

## జగన్‌తో మిలాఖత్ అయి
# కృష్ణా జలాల దోపిడీ

- కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

మిగతా 2లో



హైదరాబాద్ (తరంగాలు)
నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ




# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

- ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం
- కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు
- నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు

మిగతా 2లో



హైదరాబాద్,(తరంగాలు)
: గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-

మిగతా 2లో


## బిఆర్‌ఎస్ అధికారంలోకి రావాలంటే

రిజర్వేషన్లపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు.
ధర్నాలు, రైల్ రోకోలు, అవసరమైతే బంద్ కు పిలుపు ఇస్తామని, ఎవరూ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని సూచించారు. నరేంద్రమోడీని కలిసిన సిఎం రేవంత్ రెడ్డి బిసి బిల్లు గురించి కనీసం అడగలేదని, బిజెపికి కూడా బిసిలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వం దెబ్బతీసేలా పాఠ్యపుస్తకాలు మారుస్తున్నారని, కుమురంభీమ్ చిత్రపటం తొలగించి సైబర్ టవర్స్ ఫొటో ముద్రించారని కవిత మండిపడ్డారు.

## జూన్ 19న శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర.. ప్రకటించిన ఇస్రో

సాంకేతిక సమస్యతో వాయిదా పడిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌక ప్రయోగానికి సంబంధించి కొత్త తేదీని ఇస్రో తాజాగా ప్రకటించింది. ఈనెల 19న ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు వెల్లడించింది. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగం ద్వారా భారత్, పోలండ్, హంగేరీకి చెందిన నలుగురు వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపుతున్నారు. ఈ మిషన్‌కు భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పైలట్‌గా వ్యవహరించబోతున్నారు.అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ 'యాక్సియమ్' చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్-4' మిషన్ లో భాగంగా స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా వీరు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. దీంతో ప్రైవేట్ రోదసి యాత్ర ద్వారా ఐఎస్ఎస్‌కు వెళ్లిన తొలి భారత వ్యోమగామిగా శుభాన్షు చరిత్రకెక్కనున్నారు. ఇప్పటికే భారత్‌కు చెందిన ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. రష్యా సహకారంతో అంతరిక్షయానం చేశారు. రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల (1984) తర్వాత శుభాన్షు ఈ గౌరవాన్ని దక్కించుకోనున్నారు. నాసా సహకారంతో శుక్లా ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. పైలట్‌గా ఈ యాత్రలో పాల్గొనేందుకు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నానని శుక్లా ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.నిజానికి మే 29నే ఈ ప్రయోగం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. తొలుత ఈ ప్రయోగాన్ని జూన్ 8వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 10, జూన్ 11కు వాయిదా పడింది. యాక్సియం-4 మిషన్‌కు సంబంధించిన ఫాల్కన్-9 రాకెట్ తనిఖీల్లో ద్రవరూప ఆక్సిజన్ లీకేజ్ కారణంగా జూన్ 11న జరగాల్సిన ఈ ప్రయోగం మళ్లీ వాయిదా వేశారు. లీకేజ్‌కు సంబంధించిన మరమ్మత్తులు పూర్తిచేసేందుకు మరింత సమయం పడుతుందని, రాకెట్ లాంచింగ్‌ను వాయిదా వేస్తున్నట్టు స్పేస్ఎక్స్ తెలిపింది. ఈ క్రమంలో ఇప్పుడు కొత్త తేదీని ప్రకటించింది.

## విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ



(మొదటి పేజి (తరువాయి)

సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు.

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రు లకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపా రు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన



హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.

అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

(మొదటి పేజి (తరువాయి)

బనకచర్ల లింక్‌ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు.

రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి- బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు

. 2 టీ-ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలం గాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

## నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు




హైదరాబాద్,జూన్14 నగరంలోని నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నాలాల్లో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలని, నాలా ఆక్రమణలుంటే తొలగించాలన్నారు. శుక్రవారం చింతల్‌బస్తీ మీదుగా సాగే బుల్కాపూర్ నాలా విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. చింతలబస్తీలో మూడ్రోజుల క్రితం తొలగించిన నాలా ఆక్రమణల కింద భారీగా పేరుకుపోయిన పూడికను తొలగించాలన్నారు. శంకర్ పల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి వచ్చే నాలా మియాఖాన్ గడ్డ, జన్వాడ, ఖానాపూర్, కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, రాయదుర్గం, ఓయూకాలనీ, షేక్ పేట, బీజేఆర్ నగర్, మహాత్మాగాంధీ నగర్, హాఖిమ్సా విరాట్‌నగర్, బృందావన్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం మిలటరీ ఏరియా, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, చింతలబస్తీ, తుమ్మలబస్తీ, ఖైరతాబాద్ మీదుగా హుస్సేన్ సాగర్‌కు వరదనీరును తీసుకువస్తుంది. చింతల్ బస్తీలో ఇటీవల హైడ్రా అధికారులు నాలాల కబ్జాలను తొలగించే సమయంలో ధ్వంసమైన వాటర్ బోర్డు మెయిన్ పైప్ లైన్ ను అధికారులు రిపేర్లు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ పనులను ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైడ్రా నాలా ఆక్రమణ తొలగింపు సందర్భంగా బంజారాహిల్స్ సంప్ ఔట్ లెట్ నుంచి మసాబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్ కు మంచినీటిని సరాఫరా చేసే 300 ఎంఎం డయా పైప్‌లైన్ దెబ్బతిన్నది.

## అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి



భీమవరం,జూన్14
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఆమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే యోగాంధ్ర కార్యక్రమం ఏపీ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నెలరోజుల పాటు యోగా శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు.

తరంగాలు


# పూడికతీతలో.........

# కోట్ల అవినీతి



**భద్రకాళి చెరువు పూడికతీత పేరుతో**
**కాంగ్రెస్ నాయకుల కమిషన్ల మేత**
**మట్టి తవ్వకాల్లో పారదర్శకత కరువైంది**
**టెండర్లలో అర్హత లేని వారితో ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కయ్యారు**
**కాంగ్రెస్ నేతల కమిషన్ల కోసమే పూడికతీత పనులు ఆలస్యం**
**చెరువు మట్టిని అమ్ముకోవడం సిగ్గుచేటు**
**అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలించిన ప్రభుత్వ మాజీ చీఫ్ విఫ్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**వరంగల్ ప్రతినిధి, జూన్ 14,తరంగాలు :** భద్రకాళి చెరువు పూడికతీత పేరుతో కోట్ల అవినీతికి కాంగ్రెస్ నాయకులు తెరలేపారని ప్రభుత్వ మాజీ చీఫ్ విఫ్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. శనివారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి దాస్యం విజయ్ భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న భద్రకాళి చెరువు పూడికతీత కార్యక్రమంలో మట్టి తవ్వకాల్లో పారదర్శకత కరువైందని,టెండర్లు గోల్‌మాల్... పనుల పరేషాన్ నెలకొందని తెలిపారు.భద్రకాళి చెరువు నీటిని నవంబర్ నెలలో వొదిలినా... మార్చి వరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు...?వచ్చిన టెండర్లలో అర్హత లేని వారితో కుడా, ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కై కమిషన్ల ప్రాతిపదికన పనులు కేటాయించారని ఆరోపించారు.భద్రకాళి చెరువు పూడికతీత పనులు ఆలస్యం కావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్ వంటి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కమిషన్ల కోసమే పనులను ఆలస్యం చేశారని విమర్శించారుఅర్హత లేని కాంట్రాక్టర్‌కు కుడా అధికారులు ... పనులను కమిషన్ పద్ధతిలో అప్పగించారని ఆరోపించారు.కాంట్రాక్టు పనులలో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యే, మేయర్, ఇతర ప్రజాప్రతినిధుల వాటా ఎంత అని ప్రశ్నించారు..ఇప్పటి వరకు పూడికతీత పనులు నత్తనడకన సాగాయని, జరిగిన పనుల అంచనా పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారుచెరువు మట్టిని అమ్ముకోవడం సిగ్గుచేటని అన్నారు.పనులు పూర్తి చేసే వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించవద్దని డిమాండ్ చేశారు.కేవలం 30 శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయని అన్నారు.హడావుడిగా నీళ్లు బయటకు వదిలిన అధికారులు అంతే వేగంగా పనులు చేయలేదని, కంచె గచ్చిబౌలి భూములు చదును చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి జేసీబీలు, టిప్పర్లు దొరికాయి... కానీ ఖాళీ చేసిన భద్రకాళి చెరువు పూడికతీతకు కాంట్రాక్టర్‌కు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధికి, అధికారులకు జేసీబీలు దొరకలేదా అని ఎద్దేవా చేశారు.కాంట్రాక్టర్ అసమర్థత, స్థానిక ఎమ్మెల్యే , అధికారుల కాసుల కక్కుర్తి, కమిషన్ల వలన పూడికతీత పనులు ఆలస్యం అయ్యాయని ఆరోపించారు.ఇప్పుడు వర్షాలు పడుతుండడంతో ఎంత వరకు పనులు అయ్యాయో అంచనా ఎలా వేస్తారని ప్రశ్నించారు. పూర్తి చేయని పనులకు సైతం బిల్లులు తీసుకొనే ప్రమాదం ఉందని, వాటిపై రాబోయే ప్రభుత్వం విచారణ చేపడతామని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ చట్టానికి వ్యతిరేకంగా చెరువుల్లో ఐ ల్యాండ్‌లు నిర్మిస్తున్నారు... ఐ ల్యాండ్ల పేరుతో సైతం అవినీతికి తెరలేపారు.కుడా, ఇరిగేషన్ అధికారులు వారి బినామీలతో పనులు చేయిస్తున్నారు.భద్రకాళి చెరువు మీద ఆదారపడిన 800 మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారు. మొత్తం రెండు వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టపోతున్నారని వారికి భృతిని అందించాలని కోరారు.భద్రకాళి బండ్ కట్టినప్పుడు ఎన్‌జీటీ నిబంధనలను ఉల్లంఘించారని నాడు గగ్గోలు పెట్టిన ఇదే కాంగ్రెస్ నాయకులు నేడు ఐ ల్యాండ్‌ల పేరుతో చేస్తున్నది ఏంటీ..? అని ప్రశ్నించారు.భద్రకాళి చెరువు పూడికతీత పనులు 50 శాతం కుడా పూర్తికాలేదు.. ఐ ల్యాండ్‌ల పేరుతో చెరువు విస్తీర్ణం తగ్గించారని, సుందరీకరణ మొదలుకాలేదని, కనీసం మత్తడి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ప్రజల తరపున కోరారు.ప్రభుత్వం వెంటనే పూడికతీత పనులు ఎంత వరకు జరిగాయో అంచనా వేయాలని కోరారు.లెక్కలు తేలే వరకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించవద్దని కోరారు.అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పూడికతీత జరిగిన ప్రదేశంలో నీరు నిలవడంతో ఒక బాలుడు చనిపోవడం బాధాకరమని అన్నారు, బాధిత కుటుంబాన్ని ఆదుకొని నగదు సాయం అందించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తుంది**
**ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన**
**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ రామచంద్రు నాయక్**



**నర్సింహుల పేట 13 జూన్ తరంగాలు:** పేద ప్రజల అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ప్రజా ప్రభుత్వమని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శాసనసభ ఉప సభాపతి జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. శనివారం నర్సింహుల పేట మండలంలోని పెద్ద నాగారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల తొలి విడత కార్యక్రమంలో అర్హులైన పేద ప్రజలకు ముగ్గు పోసి ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ప్రభుత్వం ద్వారా అందరికీ అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అందరూ సహకరించాలని వారు కోరారు. సంవత్సరం నర కాలంలోనే అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేసి అభివృద్ధి పథంలో డోర్నకల్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నానని వారు అన్నారు. రానున్న రోజుల్లో నాలుగు విడుదల లో అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రమేష్ బాబు మండల అభివృద్ధి అధికారి కిన్నెర యాకాయ్య హౌసింగ్ ఏఈ సుగుణాకర్ రావు రెవెన్యూ అధికారి అఖిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నేత సతీష్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు శేరి రామకృష్ణ గాడిదల సోమలింగం మధుబాబు,నరేష్,గుండ ??గాని వెంకన్న గౌడ్ అశోక్ రెడ్డి అనిల్ రాజేందర్ రాజు భాస్కర్ బోనాల ప్రవీణ్ వెంకట్ రెడ్డి పాపా నాయక్ లాలూ నాయక్ వీరు నాయక్ శంకర్ నాయక్ అలవాల శ్రీనివాస్, మహబూబ్ ఖాన్



దోమల యాదగిరి గౌడ్ గాడి పెల్లి శ్రీనివాస్ గౌడ్ చల్ల మధుకర్ రెడ్డి రమేష్ లచ్చు ఈరన్న రాజేందర్ నాయక్ కాస యాకయ్య కొంపల్లి యాకన్న ఉపేందర్ గౌడ్ వీరన్న నాయక్ రాజు నాయక్ ముఖేష్ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ



**సంగెం జూన్ 14 (తరంగాలు):** సంగెం మండలం నర్సానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు లింగాల కుమారస్వామి తల్లి ఐలమ్మ ఇటీవలే మృతిచెందగా నేడు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఐలమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నిమ్మబడే వెంకటేశ్వర్లు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పులుగు సాగర్ రెడ్డి, సదానందం, మాజీ సర్పంచ్ కుమారస్వామి, బిచ్చయ్య నాయక్, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రావుల రాంరెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చిన్న గూడూరు , జూన్14 తరంగాలు:** చిన్న గూడూరు మండల సాధికులు రావుల రాంరెడ్డి రేపు 90 వ జన్మదిన సందర్భంగా నేడు చిన్నగూడూరు మండల కేంద్రంలోని వారి నివాసానికి విచ్చేసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల అభినవరెడ్డి, మరిపెడ మాజీ సర్పంచ్ రామ్ లాల్, చిన్నగూడూరు మండల మాజీ జెడ్పిటిసి సునీత%ఽ%మురలీధర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శాగంటి సందీప్ గ్రామ అధ్యక్షుడు భత్యం రమేష్, యూత్ నాయకులు జీవన్, మధు, కోటేష్, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం ఇల్లెందు రహదారిపై బస్సు లారీ ఢీ



**ఖమ్మం జిల్లా బ్యూరో/(తరంగాలు)జూన్ 14:** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామ సమీపంలో ఖమ్మం నుండి ఇల్లందు వెళ్తున్న టీ స్ 04 యుడి 8333 నెంబర్ గల ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్ ,ఇల్లందు నుండి ఖమ్మం వెళ్తున్న టీ స్ 29 టీబి 8889 అశోక్ లేలాండ్ యాష్ లారీ రహదారిపై ఎదురెదురుగా ఢీ కొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంలో గాయపడిన వారిని 108 వాహనం ద్వారా వైద్య చికిత్సలకు ప్రభుత్వాసుపత్రికి క్షతగాత్రులను తరలించారు.అనంతరం క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆర్టీసీ బస్సును పక్కకు తీసి ట్రాఫిక్ ను కారేపల్లి ఎస్సై బైరు గోపి,కామేపల్లి పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ కి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.బస్సులో ఎంత మందికీ తీవ్ర గాయాలు అయింది అనే సమాచారం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించండి

**అంగన్వాడి టీచర్ పి.విజయ లక్ష్మి.**







**చెన్నారావుపేట జూన్ 14 (తరంగాలు)** పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడి టీచర్ పి విజయలక్ష్మి పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో అమ్మ మాట -అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని పిల్లలు తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తామని అన్నారు, మూడు సంవత్సరాల పిల్లల పేర్లను అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు, అంగన్వాడి కేంద్రంలో పిల్లల మానసిక ఉత్సాహాన్ని పెంచడం కోసం ఆట పాటల ద్వారా ఆంగ్ల మధ్యమంలో విద్యను అందిస్తామని పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బి.రజిత,ఎం.సరోజన మరియు ఆయాలు నీలమ్మ కట్టమ్మ,శారద, తల్లులు అరుణజ్యోతి,హారిక, ప్రవళిక, శ్రీలత,చంద్రకళ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతం



మేడ్చల్ జిల్లా జడ్జి మేకల అర్జున్ స్వామివారికి ప్రత్యేక పూజలు





**గణపురం, జూన్ 14 తరంగాలు:** కాకతీయులు నిర్మించిన కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అద్భుతమని మేడ్చల్ జిల్లా జడ్జి మేకల అర్జున్, అన్నారు. శనివారం ఆయన ఎన్ ఐ ఎ అధికారి, విశాల్ గౌతమ్ తో కలిసి కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ అద్భుత శిల్ప సంపదని భావితరాలకు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. మరోసారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిస్తామని అన్నారు. వారి వెంట జమీల్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాధికారమే మాలల అంతిమ లక్ష్యం

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు యరమల రాములు



**భద్రాద్రి ప్రతినిధి/జూన్14/తరంగాలు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాల మహానాడు ఆత్మీయ సమ్మేళనం కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు సభ అధ్యక్షులు పూల రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు వ్యవస్థాపకులు ఎర్రమళ్ల రాములు విచ్చేసినారు వారు మాట్లాడుతూ రాజ్యాధికారమే మాలల అంతిమ లక్ష్యం కావాలని ప్రతి ఒక మాల రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఏమైతే బాబాసాహెబ్ వారసులమని చెప్పుకుంటున్న మనం బాబాసాహెబ్ కన్నా కళల్ని నిజం చేయటానికి రాజ్యాధికారాన్ని సాధించినప్పుడే అది నిజమైన బాబాసాహెబ్ ఆశయం నెరవేర్చినట్టు అవుతుందని ,వారు చెప్పినారు ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దామల సత్యం మరియు అంబేద్కర్ వాదులు మధ్యల శివకుమార్ మాట్లాడుతూ వారు కూడా బాబాసాహెబ్ యొక్క వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని రాజ్యాధికారం అధికారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ,అనంతరం వక్తలు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ యొక్క విధానములో ఈ రాష్ట్రంలో మాలలు ముందుండి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ప్రతి ఒక్కరు పిలుపునిచ్చారు ,ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఉపాధ్యక్షులు నౌతాన్, ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్ ,ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ దామల సత్యం ,అంబేద్కర్ వాదులు మధ్యల శివకుమార్ బూయ్యన వీరబాబు ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు ,లింగాల రవికుమార్ ,ఎంపి,బాబురావు



,నల్గొండ నుండి నల్గొండ జిల్లా అధ్యక్షులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్షులు కార్యదర్శులు మరియు మహిళా మణులు మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజా మార్గం



**నర్సంపేట జూన్ 14 తరంగాలు:** తెలిసి తెలియక చేసిన కొన్ని తప్పులకు శిక్షలు అనుభవించే కంటే రాజీ పడదగిన కేసులలో రాజీ పడడం ద్వారా కేసుల నుండి పరిష్కారం పొంది కక్ష సాధింపులు లేని సమాజ నిర్మాణమే లోక్ అదాలత్ లక్ష్యమని సబ్ జడ్జి వరూధిని అన్నారు. నర్సంపేట కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ సబ్ జడ్జి వరుధిని మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో రాజీ పడడం ద్వారా కేసుల నుండి పరిష్కారం పొందవచ్చని లోక్ అదాలత్ లో కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు శనివారం నిర్వహించిన లోక అదాలతో 42



క్రిమినల్ కేసులు, నాలుగు ఎక్సైజ్ కేసులలో 20,000 ఫైన్ తో, 15 బ్యాంకు పి ఎల్ సి కేసులు 6,69,086 రూపాయల సెటిల్మెంట్ తో, 328 ఎస్టిసి కేసులలో 8,43,050 రూపాయలతో సెటిల్మెంట్లు జరిగి లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి చంద్ర ప్రసన్న, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ, ఏపీపి ఏసిపి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లోక్ అదాలత్ మెంబర్ మోటూరి రవి, లీగల్ సర్వీస్ అథారిటీ న్యాయవాది దొంతి సాంబయ్య, న్యాయవాదులు తండా సారంగపాణి, రహీముద్దీన్, కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి, అంబటి రాజ్ కుమార్, పొనుగోటి అజయ్, బొడ్డుపల్లి అజయ్, కందకట్ల వీరేష్, పండుగ శ్రీనివాస్ ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, బ్యాంక్ అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీసులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

# రక్తదాతలు... ప్రాణదాతలు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట జూన్ 14 తరంగాలు :** ప్రాణాపాయ స్థితిలో ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం అనేది ప్రాణదాతలతో సమానం అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్ది రక్తదాతలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో కరోనా లాక్ డౌన్ తో రాష్ట్రంలో రక్త నిల్వలు తగ్గిపోవడంతో తాను నర్సంపేట శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు రక్తదానం చేయాలంటూ నియోజకవర్గం లో పిలుపునివ్వడం జరిగిందని ఆ పిలుపుమేరకు నియోజకవర్గ యువత పెద్ద ఎత్తున స్పందించి 24 గంటల్లోనే రికార్డు స్థాయిలో 1005 యూనిట్ల రక్తాన్ని రక్తదాతల ద్వారా సేకరించినట్లు తెలిపారు. అలాగే 5610 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడానికి దాతలు నమోదు చేసుకున్నారని ఆపద ఉన్నవారికి రక్తదానం చేసే ప్రతి ఒక్కరికి పేరుపేరునా పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మరొకసారి రక్తదాతలందరికీ అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వం వెంటనే రైతు భరోసా డబ్బులు ఇవ్వాలి



నర్సంపేట బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ

**నర్సంపేట జూన్ 14 తరంగాలు :** గత సీజన్లో రైతు భరోసా ఇవ్వని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని నర్సంపేట రూరల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో నామాల సత్యనారాయణ హాజరై మాట్లాడాడు. గత ఎండాకాలం సీజన్లో రైతులకు రైతు భరోసా కేవలం మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు అందులో కొందరికి మాత్రమే రైతు భరోసా వేశారని ఇప్పుడు వానాకాలం సీజన్ మొదలు అవుతుంది కావున గతంలో రైతు భరోసా ఇవ్వని రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సమయానికి రైతుబంధును రైతుల ఖాతాలో వేసి రైతులను ఆదుకున్నాడని నేటి ముఖ్యమంత్రి ఒక సీజన్ రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేశాడని అదేవిధంగా గత సీజన్లో కొంతమంది రైతులకు మాత్రమే వేసి చాలామంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా బాకీ ఉన్న రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారాములు మోతే జైపాల్ రెడ్డి మోతే పద్మనాభ రెడ్డి కోమండ్ల గోపాల్ రెడ్డి బండారి రమేష్ మోటూరి రవి కొడారి రవి తాళ్లపల్లి రాంప్రసాద్ భూక్య వీరన్న కడారి కుమారస్వామి పెద్ది శ్రీనివాసరెడ్డి వల్లాల కరుణాకర్ అల్లి రవి మర్ద నవీన్ సంగెం శ్రీకాంత్ చిప్ప రాజు తో పాటు తదితరులు ఉన్నారు.

# అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు

ఎమ్మెల్యే డా.మురళి నాయక్

**మహబూబాబాద్, ప్రతినిధి, జూన్ 14, (తరంగాలు):** మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్,వినతిమేరకు.మహబూబాబాద్ నియోజక వర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు.మహబూబాబాద్ నియోజక వర్గంలో ఎక్కువ ఆదివాసీ,గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ళు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని .మన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లకు అందంగా 1500 ఇండ్లు కావాలని ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విన్నవించగా వారి కోరిక



మేరకు 1000 ఇందిరమ్మ ఇళ్లు అదనంగా నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చారు.అందుకు స్థానిక ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 14:(తరంగాలు)** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కల్వల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను 34 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడమే మా లక్ష్యమని, ఇల్లు అనేది ప్రతి మనిషి కల ఆ కలను సహకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథక లక్ష్యం.. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గండి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, పొడిటి దినేష్, చింతనూరి చిన్న వెంకన్న, గంగరాజు, యుగేందర్, బొడ్డు బిక్షం, అరిపెల్లి యాకయ్య, లచ్చయ్య, శేఖర్ రెడ్డి, చంద్రం, సామల చందు, నరేందర్, ఓరుగంటి శ్రీను, నలమాస వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి ప్రదాతలకు పాలాభిషేకం






**కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయం**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రదాతల చిత్రపటాలకు పాలాభిషేకం**

**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జూన్ 14,(తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శనివారం అమీనాపురం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కేసముద్రం మునిసిపాలిటీని ఏర్పాటు చేయడమే కాకుండా మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు వివిధ అభివృద్ధి పనుల క్రింద 100 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినందుకు అభివృద్ధి ప్రధాతలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి, మహబూబాబాద్.శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కు పాలాభిషేకం చేసి కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గతంలో పాలిటెక్నిక్ కాలేజీని, డిగ్రీ కాలేజీని, అగ్నిమాపక కేంద్రాన్ని, బైపాస్ రోడ్డును, అంబేద్కర్ నుండి కోరుకొండ పెల్లి క్రాస్ వరకు ఆర్ అండ్ బి రోడ్డును , 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గానికి అదనంగా 1000 ఇండ్లుమంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరగా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కే సముద్రం మున్సిపాలిటీని అభివృద్ధి పదములో నడిపించే అభివృద్ధి ప్రదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శీను, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగాల నేతాజీ, జన్ను కట్టయ్య, సామ సుధాకర్ రెడ్డి, మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కదారి నాగేంద్రబాబు, లాకావత్ బాలు నాయక్, భోగం రమాదేవి, కుక్క ముడి యాకయ్య పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం






**మహబూబాబాద్ ప్రతినిధి,జూన్14 ,(తరంగాలు):** నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నూతన గృహ నిర్మాణ ముగ్గు పోయి కార్యక్రమాన్ని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ మరియు ఎన్టీఆర్ నగర్ లోని నిరుపేద లబ్ధిదారులకు ముగ్గులు పోయూ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే నా ఇందిరమ్మ ఇండ్లు గుర్తుకు వస్తాయని, పేదల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండు గోపాల్,సుభాష్ రెడ్డి, చిట్ట సులోచన, కీర్తి శ్రీలత, హౌసింగ్ ఎయ్యి అభినయ్ గౌడ్, మున్సిపల్ ఆఫీసర్లు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసముద్రం విలేజ్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మండల ఓ బి సి అధ్యక్షులు చిట్ల సంపత్, మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, విలేజ్ గ్రామ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల లక్ష్మణ్,గుబరాజు,గుండు లక్ష్మీనారాయణ,జీలకర్ర బాబు, బట్టి గులాబీ, ఎండి సోనీ,ఎస్ కే యాకుబ్బి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న 17వ వార్డు కౌన్సిలర్ షేక్ ఎజాస్,

# మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి.జూన్ 14 తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి పట్టణంలో మాజీ కౌన్సిలర్ షేక్ ఎజాస్. జన్మదిన సందర్భంగా 17వ వార్డులో నిరుపేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడంజరిగింది.ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు.బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు తమ తమ పుట్టినరోజు పెళ్లిరోజు నాడు ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు సామూహిక సేవలు చేసే విధంగా కార్యక్రమాలు చేయాలని 17 వ వార్డు కౌన్సిలర్ ఎజాజ్ ప్రతి సంవత్సరం తనపుట్టినరోజుకు ఉచితవైద్యశిబిరంనిర్వహించడం జరుగుతుందని 17వ వార్డుల్లో చాలామంది నిరుపేద పేద మధ్యతరగతి ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. మాజీ కౌన్సిలర్ ఎజాస్ మాట్లాడుతూ ఈ శిబిరంలో దాదాపు ఓ పి 280 మంది పాల్గొని వివిధ రకాలైన వైద్యం అనగా గుండె, కంటికి సంబంధించిన మరియు స్త్రీల వైద్య నిపుణులు మరియు డయాబెటిక్ సంబంధించిన డాక్టర్స్ మహిత హాస్పిటల్ డాక్టర్ యశోద భాయ్ మరియు యశోద హాస్పిటల్ డాక్టర్స్ నమో, సాయి దుర్గ, అఖిల్, వనితనీలాద్రి. హాస్పిటల్ డాక్టర్స్ ఆశాజ్యోతి,సమద్ తబ్రేజ్ శ్రీ నేత్రాలయ కంటి హాస్పిటల్ డాక్టర్ ఫాతిమా 80 మందికి కంటి చికిత్సలు చేసిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. వారందరికీ తమ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ ప్రజలు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాస్పిటల్స్ సిబ్బంది కిరణ్, గీత,నాను నరేష్,అశోక్ ,అజర్, ప్రశాంత్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఓ.సి.మంజూరు చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి జూన్ 14 తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని సరికొండ గ్రామానికి చెందిన సలేంద్ర శశికళ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదనికల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికితెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 1,50,000/- రూపాయలు మంజూరు చేపించారు. ఈ కార్యక్రమంలో శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి సురేందర్ రెడ్డి, రఘుపతి యాదవ్ మరియు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు

# ఇండ్లపై తెగిపడిన 33 కేవి విద్యుత్ తీగలు

**సమస్యను పరిష్కరించండి**

**శాశ్వత పరిష్కారంచూపడంలేదని ప్రజల ఆందోళన**





**కల్వకుర్తి:జూన్ 14, తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి పట్టణం 10 వ వార్డులోని ఎన్జీవోస్ కాలనీ వెనుక నివానముంటున్న వడ్డెరుల ఇండ్లపై 33 కే.వి. హైటెన్షన్ విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.అ సమయంలో బయట ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.ఒకేసారి అధిక విద్యుత్ సరఫరా జరగడంతో ఇండ్లలోని పలు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి.దింతో ప్రజలు ఏమి జరిగిందో తెలియక ఇండ్ల నుండి బయటికి పరుగులు తీశారు. ఈ విద్యుత్ తీగల కింద ఉన్న ఇండ్లలోని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు.విషయం అధికారులకు తెలియడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారితో ప్రజలు గొడవకి దిగారు.గతంలో ఎన్ని సార్లు అధికారులకు చేప్పిన తాత్కాలిక పరిష్కారం తప్ప శాశ్వత పరిష్కారంచూపడంలేదని ప్రజలు ఆందోళనకు దిగారు.విద్యుత్ తీగలు వారి ఇండ్ల పై నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.అక్కడికి వచ్చిన విద్యుత్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఈ విషయం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి చేరావేస్తామని, తొందరగా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

# రక్తదాతలందరూ ప్రాణదాతలే

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







**వరంగల్ ప్రతినిధి, 14 జూన్, తరంగాలు:** రక్తదాతలందరూ ప్రాణదాతలని, ఇది సామాజిక బాధ్యత అనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు. ప్రమాదాల బారిన పడిన సమయంలో, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, ఐఎం ఏ, స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని ఆన్నారు.రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్త దానం చేసిన 52 మంది డాక్టర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్ లకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ మహమ్మద్, ట్రెజరర్ డాక్టర్ శిరీష్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్,యువ నేతాజీ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, రాజు